# (బహుమతి పొందిన) కథ

# "మమత"

—జే. సనారా

క్రరలేనివాళ్ళు గొర్రెయినా కనుస్తుం దన్నట్లు, చిరుగుల వస్త్రంలాంటి చింకిరి బింకిరి కప్పు అయినా సరిగాలేని కమల ఇంటిమీద సాయంత్రపు చుట్టం లాగా వచ్చిన ఉదయపు వాన తన ప్రతాపాన్ చూపెట్టుంది.

కమల రాత్రినుండి మూసిన కన్ను తెరవకుండా పడిఉంది, మగతలో ఆమె కలవరిస్తూ చేయివిసిరేసరికి, గోడప్రక్కగా ఉన్న "కుట్టుమెషీన్" చక్రం శబ్దం చేసింది.

నీలికి కడుపులో పేగులు మాడిపోతున్నాయి, ఏడేండ్ల నీలి అరిందాల ఆరిపోయే 'పొయ్యి'ని వెలిగిస్తూ, సతమతమయి గంజి ఇంకని అన్నంవండింది. మామిడికాయ పచ్చడి వేసుకొని తను కాస్తాతిని, మిగిలింది గిన్నెలో పెట్టుకుని, కండ్లుతెరుస్తూమూస్తూ మూలుగుతున్న తల్లికిచెప్పి, వానలో తడుస్తూ బయల్దేరింది.

ఇంచుమించు పరిగెత్తినట్లు నడుస్తూండేసరికి బురదలో జారిపడింది, మోచేయి డొక్కుపోయినా, గిన్నెలోని అన్నం మాత్రం క్రింద పడనీయలేదు.

ఎన్నోరోజులనుండి చచ్చి, ముడిగి, ఎండిపోయిన శవంలా, కాళ్ళూ చేతులూ వ్రేలాడేసి, కిటికీలోనుండి వచ్చే వాన జల్లుతో పెదిమలు తడుపుకొంటూ కోడి నిద్ర పోతున్నాడు ముసలాడు.

తాతయ్య కసురుతాడో, తిట్టాడో, కొట్టాడో అనే భయం నీలి వెన్నును పొడుస్తున్నా, దగ్గిరికివెళ్ళి తన చిన్ని లేత తమలపాకులాంటి చేతులతో అతను రొయ్యమీసాలను తడుముతూ 'రెల్లు పీచు' లాంటి జుట్టును సరిచేయసాగింది.

మెరుపు మెరిసి, ఉరుము ఉరిమి ఎక్కడో పిడుగుపడేసరికి, నీలి అదిరిపడి అభాటుగా ముసలాడి ఒడిలో ఒదిగి పోయింది. బోనులో పెద్దపులిలా కదిలి ఆ చిన్నపిల్లని గొంగళి పురుగులా విదిలించుకొని, తన గిట్టికొమ్మలాంటి శరీరాన్ని 'అన్నంగిన్నె' దగ్గరికి చేరవేశాడు,

ముసలాడు అవురావురుమంటూ గిన్నెలంతా ఊడ్చుకతిని, పెద్దకండ్లతో నీరుకారుతున్న జుట్టుతో: గడ్డం క్రింద చేయి ఆనించి, గొంతుకూర్చుని చూస్తున్న నీలికేసి, కుంయ్-కుంయ్' మంటూ తోకాడిస్తూ ఆశగా కండ్లు తిప్పుతున్న నల్లకుక్కకేసి మాసి గిన్నెను బలంకొద్దీ దాని ముట్టిమీద విసిరి కొట్టాడు.

'మంచినీళ్ళు-తే-పో' నీలి కలల్లో కన్పించే ఒంటికన్ను రాక్షసుడిలా గర్జించాడు:

ముసలాడి కండ్లలాగా లొట్టలుపడి సొట్టలుపోయిన జర్మన్ సిల్వర్ చెంబు తీసుకొని, పక్కఇంటికి వెళ్ళి నీలి మంచి నీళ్ళు తెచ్చి, ఇచ్చి నోరు విప్పింది,

'తాతయ్యా-అమ్మకి జ్వరం వస్తుంది రాత్రినుండి పిలిచినా మాటలేదు- కండ్లు తెరువనే తెరవటంలేదు- నాకు భయంవేస్తుంది తాతయ్యా- నువ్వు రా తాతయ్యా'

చెంబులోని చివరిచుక్క త్రాగి, గుర్రుగా చూస్తూ 'గుర్-గుర్' అంటూన్న కుక్క డొక్కలో ఈడ్చి పుట్ బాల్ను తన్నినట్లుగా తన్నాడు.

అది నూరు జాకాలు ఊదినట్లుగా ఏడ్వసాగింది, దానికితోడు పంజరంలో చిలుక తన కంఠం విప్పటంతో 'జైలు సెల్' లాంటి ఆ గదిలో 'సన్నాయి మేళం' ప్రతిధ్వనించసాగింది-

> చుక్కాని ఉగాది కథల పోటీలలో బహుమతి పొందిన మూడు కథలలోని ఇది ఒక కథ——
>
> సం॥

"కండ్లు ఎందుకు తెరుస్తుంది—? కండ్లు మూసుకపోయ్యే. ఇరువదేండ్లు ఇల్లు కదలనీయకుండా, ఒళ్ళు నలగదీయకుండా నేకళ్ళు మూయకుండా కాపాడి, సాకి, పెంచి పెద్దచేస్తే తిరిగి చూడకుండా పోయిందే! ఇర్లలుకగానే పండుగనుకొంది సిచ్చిముండ!— ముసలాడి కండ్లల్లో అగ్నిపర్వతంలో అణగారిఉన్న లావాలాంటి కసి మసి అయి కన్నీళ్ళుకారాయి— కాని వెంటనే పండ్లు కొరుకుతూ— పో—పోవే' ఎక్కడన్నా కట్టకట్టకపోయి చావండి తల్లీ- కూతురూనూ- అంటూ ఉరిమి చూశాడు—

నీలికి అర్ధమయ్యేది ఒకే విషయం- 'తాతయ్య తను రాను' అంటున్నాడు.

గదిమూలకు ముడుచుక పడుకొని ఉన్న కుక్కను కౌగలించుకొని- "నా కెవ్వరూ లేరూ పో" ఇదే నా తోడూ- నీడాను-నా ఆలనా-పాలనా చూసేది పోవే దరిద్రపు ముండా అంటూ పిచ్చెత్తిన వాడిలా అరవసాగాడు

"నువ్వుబద్ధ కృతఘ్నుడివి- ఇన్నేండ్లు నన్ను కంటికి రెప్పలా కాపాడి, నీ నీడలా వెన్నంటిఉన్నందుకు నాకు తిండి

( తరువాయి 14 పుట )

( 11 పుట తరువాయి )

# "మమత"

పెట్టకుండా పైగాతంతావా," అన్నట్లు ముసలాడిని విదలించుకొని నల్లకుక్క మరోమూలకు వెళ్లి మొరగసాగింది.

"నువ్వు రా తాతయ్యా— నువ్వు రాకుంటే— రాకుంటె——'' ఆపైన ఏమనాలో తెలియక, పిన్ను పట్టేసిన రికార్డులా మాటిమాటికి అవేమాటలు అంటూ, సన్నగా ఏడుస్తూ గోడకు చేరగిలబడి నీలి చల్లటిగాలికి మెల్లిమెల్లిగా, వెక్కుతూ, వెక్కుతూ ఆదమరిచి నిద్రపోయింది

'కని గుడ్డి—విని చెవుడు'లా ముసలాడు, గాజుకండ్ల అల్లారుస్తూ గచ్చకాయ రంగు ఆకాశంలో పుచ్చకాయంత మేర కన్పిస్తున్న నీలిమకేసి, నిద్రపోతున్న నీలికేసి, ముందుకాళ్ళ మీద తలవాల్చుకొని తననే దీనంగా చూస్తున్న నల్లకుక్కకేసి, పుకుకూ పుకుకూమంటూ కులుకుతున్న చిలుకకేసి మార్చి, మార్చి చూస్తూ జ్ఞాపకాల అగాధాల్లోకి జారిపోయ్యాడు. సాయంత్రపుఅయిదుగంటల సిరనుకూతవింటూ నోరు తెరుచుకొని నిద్రపోయ్యాడు.

* * *

"జనానా స్త్రీలాగా, బావిలో కప్పలాగా, చిన్నతనంలోనే తల్లిని పోగొట్టుకొన్న కమల ఇరువయి ఏండ్లవరకు పెరిగింది. ఎదురింటివారిలో అద్దెకున్న ఎలక్ట్రీషియన్ కుర్రాడి చలవవల్లా, జీవితమే సఫలమూ—రాగసుధారాగమూఅనే పాటగొణుక్కునే కమలకి తనంతవరకు బ్రతికింది ఒక బతుకేనా—? అన్పించింది తండ్రి ఆజన్మశత్రువులా కన్పించాడు— సంకుచితమయి ఓపరిధిలోకి కుంచించుకపోయిన ఆమె మనసు పాదరసంలా వ్యాకోచం చెంది, సెలయేటిలా పరుగెత్తింది— తండ్రి ఆడదానిలా ఏడ్చి చేతులు పట్టుకొని ఎన్నో నీతులు చెప్పాడు.

పచ్చకామెర్లవాడికి లోకమంతా పచ్చగా కన్పించినట్లు, కమలకి కండ్లముందు కమ్మినప్రేమపొరల్లో ప్రియుడి వెచ్చటి 'స్పర్శ' తప్ప మరేంకన్పించలేదు— అదేజీవితం అనుకొంది. ముందూ వెనక ఆలోచించకుండా, తండ్రిని వదిలివేసి పచ్చటిగడ్డి కప్పిన గోతిలోకి భ్రమతో ఏనుగంతటి ఆశలతో దూకి సంభ్రమం చెందింది.

అతడు మేకవన్నె పులిఅని తర్వాత తెలిసిరాసాగింది— 'తండ్రి దగ్గర నుండి డబ్బుతెమ్మని వేధించేవాడు— తాగి తందనా లాడుతూ నానా దుర్భాషలాడుతూ చెయికూడాచేసుకొనేవాడు.

రామేశం గుండె రాయి చేసుకున్నాడు— ఆస్థిఅంతా అమ్మి బ్యాంకులో వేసి, ఓ చిన్న చీకటిగదిలో అద్దెకుంటూ, పాతపేపర్లను కేజీలచొప్పున కొనుక్కొని చదువుతూ, కుక్కతో, చిలుకతో కాలక్షేపంచేస్తూ, వయసు మారకుండానే అందరిచేత 'ముసలాడు' అని పిలిపించుకోవాల్సి వచ్చింది.

అతనిలో మమత భ్రమత ఉవ్వెత్తున ఎగసిపడేది, కాని అమాయకపు కూతురి మొహంలోని క్రౌర్యం, నిర్లక్ష్యం గుర్తుకు వచ్చి అతనిలోని మమత శమించిపోయేది. అయినా కూతురి విషయాలు రోజురోజు తెల్సుకుంటూనే ఉండేవాడు— ఎలక్ట్రీషియన్ కుర్రాడు ఎలక్ట్రిక్ షాకుతో చచ్చి కమలను తిరిగి తండ్రిదగ్గర పంపే స్థితిని కల్పించాడు. కాని ముసలాడు శివమెత్తిన శివంగిలా నిండునెలలతో ఉన్న కూతురుని నడివీధిలోకి తోసివేసి తర్వాత ఎక్కడికో పారిపోయి తిరిగివచ్చాడు— అప్పటికి కమల, నీలితో, కుట్టుమెషీనుతో కాలం వెళ్ళబుచ్చుతోంది,

ముసలాడు తాచుపాములా బుసకొట్టాడు— తనకోపాన్ని ఎట్లాతీర్చుకోవాలో అతనికి అర్థంకాలేదు, కూడు—కుమ్మూ వండుకోకుండా రికామిగా కూర్చొని, కూతురు, నీలిద్వారాపంపిస్తే తింటూలిట్టూ కాస్తా వూరట చెందుతాడు,

———

ఈదురుగాలి— బోదురు కప్పల సంగీతం— 12 గంటలు కొట్టుతున్న గడియారం ఇవన్ని అతన్ని సంచలన పర్చసాగాయి. ఒక్కోగంట అతని గుండెల మీద సమ్మెటపోటులా తగలసాగింది. నిద్రలో నవ్వుతున్న నీలి మొహం ముద్దుపెట్టుకొని, బయటకు బయల్దేరాడు,

నీలికండ్లు తెరిచేసరికి కాకులు, పిట్టలు, కోళ్ళు, చెట్లమీద ఇండ్లమీద అరుస్తున్నాయి. తాతయ్య కుర్చీ ఖాళీగా ఉంది. నీలి ఇంటికేసి పరిగెత్తింది. ఇంటిముందర జనం పోగుపడిఉన్నారు?

తల్లి మంచందగ్గరనుండి లేచి వస్తూ ముసలాడు నీలికేసి చేతులు చాచాడు— నీలి తప్పించుకొని తలఅడ్డంగా ఊగిస్తూ తల్లిదగ్గరికి వెళ్ళింది తల్లి మొహంనిండా దుప్పటి కప్పిఉంది ఇంటిపక్క ఆడాళ్ళు ఇద్దరు— ముగ్గురు ఏడుస్తున్నారు.

నీలి చిన్ని హృదయానికి జరిగిందేమిటో ఛాయాచాయగా అర్థమయింది. ఎవరు పట్టుకున్నా ఆగకుండా, 'నేరమ్మంటే వచ్చావా తాతయ్యా, నువ్వే నువ్వే అమ్మని — — —' అంటూ ముసలాడిని కొట్టబోయ్యే దానిలా గింజుకుంటూ ఏడవసాగిరిది

వెళ్ళిపోతున్న ముసలాడికి ఒకేవాక్యం చెవుల్లో గింగురుమంటుంది, 'నువ్వే తాతయ్యా — అమ్మని అమ్మాని'—

(తరువాయి 13వ పుట)

( 14 పుట నుండి )

ముసలాడి సంగతి ఎవరూ పట్టించు కోలేదు, చందాలు వేసుకొని కమలని మట్టిచేశారు, "తాతయ్య దగ్గరికి నే పోను—" అని ఏడుస్తూ "గీ" పెట్టే నీలిని తప్పనిసరయి పక్కింటాయన ముసలాడిదగ్గరికి తీసుకవెళ్ళాడు.

దగ్గరగా చేరవేసిఉన్న తలుపులు తెరిచాడు.

"తాతయ్యా" గుండెలవిసి పొయ్యేలా నీలి కేకవేసింది— దూలానికి వ్రేలాడుతున్న ముసలాడి కాళ్ళు పట్టుకొని ఏడుస్తూ ఉండిపోయింది నీలి— నల్ల కుక్క కాలుగాలిన పిల్లిలా గదంతా తిరుగుతుంటే పంజరంలో చిలుక రెక్కలు తటతట కొట్టుకొంటుంది.

పోలీసులువచ్చి ముసలాడి గుప్పిట్లో బిగుసుకపోయిన వీలునామా కాగితాన్ని బయటకు తీశారు,

ఒక్క అయిదు వేలు మాత్రమే నీలికి చెందుతాయి. మిగతాఅంతా అనాధ స్త్రీల సేవాసదనానికి వ్రాశాడు.

ఆశ్చర్యకరమయిన విషయ మే మిటంటె— నల్లకుక్కపేర రెండు వేల రూపాయలు వ్రాయబడి ఉండటం.



## గుసగుసలు

హైదరాబాదు లోని సైకెళ్ళకు పన్ను తీశేశారుటగా బావా?

అవునయ్యా బావా నీ పురచెయ్యి తీయ్యి నా ఎడమచేయి పెడతాను అన్నట్టున్నది టాక్సువారా ఇపుడు పోలీసులు అయిన దానికి కాని దానికి సైకిళ్ళు పట్టుకొని రు. 5 నుంచి పది రూపాయలు జరిమానా వేస్తున్నారయ్యా బావా!

(9 వపుట నుండి)

కుడిలాంటిమరిది. ఇంతదయార్ద్ర హృదయుడిగా మారాడంటే నిజంగా ఆశ్చర్యంగా లేదూ? ఆస్తి పోతేపోయింది. దేశం నాలుగుమూలలా చూడటం వల్లనో మరెందుకో అతనిలో మార్పు వచ్చిందని అందుకు సంతోషించి... అన్నింటికంటే సీతాడుగట్టిది.. భగవంతుడికి జన్మంతా రుణపడ్డావు,. అయినా అంతా నీ అదృష్టమే అనుకో, డిశంబరు 27 తేదీన నేను నిద్రపోతేవట్టు అనుకో.. అప్పుడప్పుడూ చెలపాయ్. అడుగుతూ వుండేవాడు, "అమ్మా. బడిపంతులుగారు బాగున్నారా? వుత్తరం ముక్కొస్తోందా? "అని"

సశేషం






